


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 1 ఫిబ్రవరి 2025 12 పేజీలు


### ఎన్నికల ప్రవర్తన నియమావళి

# కట్టుదిట్టంగా అమలు

- ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి పమేలా సత్పతి
- పట్టభద్రులు, టీచర్ల ఓటర్ నమోదు పెండింగ్ దరఖాస్తులను ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల పై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన ఎన్నికల అధికారి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శాసన మండల సభ్యుల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి పమేలా సత్పతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని అదనపు కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మెల్సీ ఎన్నికల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ (మిగతా 2లో)




### పంట పొలాల్లోకి దూసుకెళ్లిన

# ఆర్టీసీ బస్సు..



- బ్రేకులు పేలవడంతో ఘటన, 20 మందికి గాయాలు
- సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలింపు



**సూర్య గంభీరావుపేట**

బ్రేకులు పేల్ అవ్వడంతో పంట పొలాల్లోకి ఆర్టీసీ బస్సు దూసుకెళ్లింది. గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామ శివారులోని బ్రిడ్జి వద్ద కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ సిరిసిల్ల కు వస్తుండగా బ్రేకులు (మిగతా 2లో)




### ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే...

# అంతే సంగతులు..

- నిబంధనలు పాటించని వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసులు రవాణాశాఖ అధికారులు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ట్రాఫిక్ రూల్స్,రోడ్డు నియమ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై ఇక కఠినంగా వ్యవహరిస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు సందర్భంగా పెద్దపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ నుండి నిర్వహించిన హెల్మెట్ అవగాహన ర్యాలీ ని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సబ్ జడ్జి స్వప్నరాణి జెండా ఊపి (మిగతా 2లో)



### సమర్థవంతమైన పోలీసు వ్యవస్థతోనే

# శాంతి భద్రతల పరిరక్షణ

- ప్రజా సమస్యలపై సత్వరం స్పందించండి.
- జిల్లా ఎస్పీ, పోలీసు అధికారుల పనితీరు భేష్.
- మల్టీజోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

పోలీసులు నేరాల నియంత్రణ, నేర చేదనే లక్ష్యంగా ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి పనిచేయాలని మల్టీజోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి (మిగతా 2లో)



### కాంగ్రెస్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థిగా వి. నరేందర్ రెడ్డిని ఏఐసీసీ ప్రకటించింది.

## స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన లక్ష్యం కావాలి

### - బిఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు



**సూర్య వేములవాడ**

స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన లక్ష్యం కావాలని బిఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.వేములవాడ అర్బన్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ముఖ్య ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలే మన ప్రధాన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్ధాలు చెప్పి చెప్పి మరింత బలహీన పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తారని, ప్రతి కార్యకర్త తన బలమేంటో చూపించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. 6 గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గడచిన కాలంలో ప్రజలకు అబద్ధాలు చెప్పి, చివరికి చేసింది ఏం లేదని మండిపడ్డారు. ముఖ్యంగా రైతు భరోసా ఇస్తామని నమ్మబలికి తీరా సమయానికి వాయిదాల మీద వాయిదాలు వేస్తూ ఏడది కాలం పూర్తి చేసిందన్నారు. మరో ఏడాది కాలానికి ఏం చెప్పాలో ఆలోచనలో పడిందన్నారు. ఒకే ఒక్క హామీ అమలు చేసి, మిగతా గ్యారెంటీల సంగతి ఏంటని ప్రశ్నించే కార్యకర్తలను, నాయకులను ఏదో ఒక కారణం చూపి అరెస్టు చేపిస్తున్నారే తప్ప అభివృద్ధి జరిగిందేమీ లేదన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలను తక్కువ అంచనా వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కార్యకర్తల బలమేంటో వాళ్లు చూపిస్తారన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేసే వచ్చే పంచాయతీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యకర్తకు నా వంతు సహాయ సహకారం అందిస్తానన్నారు. అందరూ కలిసి సమిష్టిగా రాణిస్తే విజయం మన సొంతమవుతుందన్నారు. ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, మాజీ జెడ్పిటిసి మేకల రవి, సీనియర్ నాయకులు బూర బాబు, ఆర్ సి రావు, తాజా మాజీ సర్పంచులు రేగులపాటి రాణి, స్వయంప్రభ, వెంకటరమణారావు, రాసురి రాజేశం, జిల్లా కోఆర్డినేటర్ వనపట్ల సందీప్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## అమాయక ప్రజలను మోసం చేస్తున్న నకిలీ అడ్వకేట్ పై కేసు నమోదు

### - సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

అడ్వకేట్ నని మభ్యపెడుతూ అమాయక ప్రజలను మోసం చేసి డబ్బులు దండుకుంటున్న నకిలీ అడ్వకేటును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.సిరిసిల్ల పట్టణానికి చెందిన ఏనుగు ఫణిందర్(33) గత కొంతకాలంగా అడ్వకేట్ అని నమ్మించి కోర్టు కేసులకు సంబంధించి వ్యాజ్యాలు దాఖలు చేస్తానంటూ పలువురు వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు దండుకున్నారని సిఐ తన ప్రకటనలో తెలిపారు. గతంలో ఒక న్యాయవాది వద్ద పనిచేసిన ఫణిందర్, ఆ న్యాయవాదికి వద్దకు వచ్చే వారిని తాను కూడా న్యాయవాదినే అంటూ మభ్యపెట్టి కేసులు వేసేందుకు డబ్బులు కావాలని మోసానికి పాల్పడ్డారు అన్నారు. పట్టణంలోని బడ్స్ అండ్ ఫ్లవర్స్ ప్రైవేట్ స్కూల్ యజమాని అయిన కొంటికర్ల వారణాసి కాలిమాత అనే మహిళకు గుంటూరులో ఉన్న భూమి సమస్య పరిష్కారం చేస్తానని నమ్మించి 25 లక్షల రూపాయలు తీసు కొన్నాడని, సంజీవయ్య నగర్‌కు చెందిన దరిపల్లి సురేష్‌తోపాటు అతడి అన్న రమేష్‌లను తను అడ్వకేట్ అని మభ్యపెట్టి చెక్ బౌన్స్ కేసు లో న్యాయ సహాయం చేస్తానని పలు దపాలుగా 91,52,050 రూపాయలు తీసుకున్నాడని సీఐ వివరించారు. సిరిసిల్ల పట్టణం పెద్దూర్‌లోని డబల్ బెడ్ రూమ్స్‌లో నివాసం



ఉంటున్న చెందిన విజయ లక్ష్మి అనే మహిళను నమ్మించి మోసం చేసి, చంపుతానని బెదిరించి 1,90,000 రూపాయలు తీసుకొన్నాడని, చంద్రంపేటకు చెందిన యెల్ల లలిత భూమి సమస్య విషయంలో కేసు వేసి ఇంజక్షన్ ఆర్డర్ ఇప్పిస్తానని నమ్మించి 11,60,000 రూపాయలు బలవంతంగా వసూలు చేశాడని ఆయన వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు శుక్రవారం నిందితుడు ఏనుగు ఫణిందర్‌ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించి నట్లు సిఐ తెలిపారు. ఏనుగు ఫణిందర్ చేతిలో మోసానికి గురైన వారు ఎవరైనా ఉంటే సిరిసిల్ల పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అంజీల ఆల్ఫ్రెడ్

**సూర్య తంగళ్లపల్లి**



జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశానుసారం ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అంజీల ఆల్ఫ్రెడ్ నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి,రికార్డులను పరిశీలించారు.ప్రతి గర్భిణీ స్త్రీ వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్లైన్‌లో నమోదు చేయాలని,ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమములో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ E.చంద్రిక రెడ్డి,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా మహిళా అధ్యక్షురాలికి చిరు సత్కారం

**సూర్య సిరిసిల్ల టౌన్**



కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలుగా కామిని వనిత ఎన్నికైనందున వారికి మాజీ కౌన్సిలర్,మాజి అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శైలజ శ్రీకాంత్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తూ పూల బొకే, శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మహిళలందరికీ న్యాయం చేస్తానని తెలిపారు.

## మల్లారెడ్డిపేట వాసికి ఇంగ్లీష్‌లో డాక్టరేట్

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన పత్తెం సత్యనారాయణ "ఇంగ్లీష్ యాజ్ ఎ గ్లోబల్ లింగ్వా ఫ్రాంకా: లాంగ్వేజ్ టీచింగ్ అండ్ ఇంటర్‌కల్చరల్ కమ్యునికేషన్ కోసం చిక్కులను అన్వేషించడం" అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను రాజస్థాన్‌కు చెందిన సన్ రైజ్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది.పత్తెం సత్యనారాయణ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్రాజ్ గోపాల్ సింగ్ చౌహాన్ పర్యవేక్షణలో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ సాధించారు. పత్తెం సత్యనారాయణ కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ఇంగ్లీష్ అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈసందర్భంగా పత్తెం సత్యనారాయణను మల్లారెడ్డిపేట గ్రామస్తులు అభినందించారు.

## మండల బిజెపి నూతన కమిటీ నియామకం

**సూర్య తంగళ్లపల్లి**




తంగళ్ళపల్లి మండలం బిజెపి నూతన మండల కమిటీని మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన కమి టీలో మండల ప్రధాన కార్యదర్శిగా ఇటికల రాజు, యువ మోర్చా అధ్యక్షునిగా కోసిని వినయ్ యాద వ్, ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా కన్నా అరుణ్ కుమా ర్, ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా నాగుల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

## మందిరాలను పరస్పరం గౌరవించుకోవాలి

**- అగ్రహారంలో ఘటన దురదృష్టకరం**

**- ముస్లిం పట్టణ కమిటీ అధ్యక్షులు అక్రమ్ పాషా**

**సూర్య వేములవాడ**

ప్రజాస్వామ్య దేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం విలువలను కాపాడుతూ పరస్పరంగా మనోభావాలను గౌరవించుకుంటూ సమాజాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ముస్లిం పట్టణ కమిటీ అధ్యక్షులు అక్రమ్ పాషా అన్నారు. వేములవాడ పట్టణంలోని మహమ్మదీయ మసీదులో శుక్రవారం పట్టణ కమిటీ ముఖ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అగ్రహారం ఆలయం వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమనీ, అట్టి ఘటనను పట్టణ ముస్లిం కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మందిరం, మసీదు, చర్చి లాంటి ప్రార్థన మందిరాలను గౌరవిస్తూ వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందన్నారు. కుల మతాలకతీతంగా సోదర భావంతో దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి షాహిద్ పాషా, కోశాధికారి ముషాహిద్ పాషా, మాజీ అధ్యక్షులు అంజద్ పాషా, మహమ్మద్ బషీర్, అబ్దుల్ రహ్మాన్, రషీర్ పాల్గొన్నారు.

### పాతగూడూర్ ఎంపీటీసీ

## స్థానాన్ని యధావిధిగా కొనసాగించాలి

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలో 8 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలతో మండల ప్రజా పరిషత్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ గెజిట్ లో పాత గూడూర్, రాజారాంపల్లి గ్రామాలను కలుపుకొని ఒక మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. కాగా ఉమ్మడి వెల్గటూర్ మండలంలో పాత గూడూర్ ఎంపీటీసీ నియోజకవర్గం ఎలా ఉందో, అలాగే కొనసాగించాలని,గతంలో ఎంపిటిసి నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రాజారాంపల్లితో తమ గ్రామాన్ని కలపడం సరికాదని గ్రామస్తులు ఆరోపిస్తూ,ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై శుక్రవారం పాత గూడూరు గ్రామస్తులంతా జిల్లా కలెక్టర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్, మండల పరిషత్ అధికారులు స్పందించి మా పాత గూడూర్ ఎంపీటీసీ నియోజకవర్గాన్ని యధావిధిగా పాత పద్ధతి (పాత గూడూర్,సూరారం) గానే కొనసాగించాలని గ్రామస్తులంతా కోరుతున్నారు.అలాగే పాత గూడూరు, రాజారాంపల్లి కలిపి ఎంపిటిసి స్థానం కేటాయించడం పై రెండు గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో గద్దర్ జయంతి

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గద్దర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాని పూలమాలలు వేసి గద్దర్ చిత్రపటాము వద్దా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షుడు ర్యాకం రాజేష్,ఈడుగు స్వామి, ఈ డుగు అంజన్న, నీరటి ప్రదీప్, మండల నరేష్,దాసరి బాబు, మండల వంశీ, మహేందర్, అనిల్,రాజశేఖర్, ఈశ్వర్,రామస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**




రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వైద్య అధికారులను ఆదేశించారు. గంభీరావుపేట మండలం గోరంటల గ్రామ శివారులో కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు సిరి సిల్లకి వస్తుండగా, గోరంటాల బ్రిడ్జి మూల వద్దకు రాగానే బ్రేకులు ఫెయిలై ఎదురుగా ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు గాయాలు కాగా, సిరిసిల్లలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికు తరలించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ ఆసుపత్రికి చేరుకుని, క్షతగాత్రులను పరామర్శించారు. బస్సు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రుల వివరాలను వారి కుటుంబ సభ్యులకు తెలియజేయాలని అధికా రులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శనివారం 1 ఫిబ్రవరి 2025



# ప్రజల గుండె చప్పుడు గద్దర్

## - ఘనంగా గద్దర్ 77వ జయంతి వేడుకలు

**సూర్య-కోరుట్ల**



ప్రజల గుండెచప్పుడు గద్దర్ అని, ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలుస్తాడని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. గద్దర్ 77 జయంతి సందర్భంగా శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గద్దర్ ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారని అన్నారు. ఆయన పాట తూటా లాగా మలిచి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేశారన్నారు. నిస్వార్థంగా ప్రజా సమస్యలపై గళం విప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆయనను కొంతమంది మనువాదులు, మతోన్మాదులు పలు విమర్శలు చేయడం సరికాదన్నారు. ఆయనకు అవార్డుల గురించి మాట్లాడే అర్హత మనువాదులకు లేదని తెలిపారు. గద్దర్ను అవమానించే విధంగా మాట్లాడేవారికి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, రాస భూమయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, కోశాధికారి భూపల్లి నగేష్, మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు గోరుమంతల సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, కోశాధికారి సామల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి కండ్లే మైకల్, కార్యవర్గ సభ్యులు ఎడ్ల ప్రభాకర్, చంటి చంద్రబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు తొత్తుగా మండల విద్య అధికారులు

**సూర్య జగిత్యాల**



ప్రైవేట్ పాఠశాలలకు తొత్తుగా మండల విద్య అధికారులు వ్యవహరిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మంద రాకేష్ ఆరోపించారు. జగిత్యాలలోని కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అంబిటాస్ పాఠశాలపై చర్యలు తీసుకోవడం లేదని మండల విద్యాశాఖ అధికారి భీమయ్యపై ఏఐఎస్ఎఫ్ నాయకులు మండిపడ్డారు. పాఠశాల పేరు ఇంటర్నేషనల్ అని పక్కన మేన్షన్ చేసి నడుపుతూ వ్యాన్ పై పాఠశాల బుక్స్ యూనిఫామ్ పై నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నయని 22 రోజుల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడం వెనక ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్లకు తొత్తుగా మారి వ్యవహరిస్తూ ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించి పేద విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేస్తున్న అంబిటాస్ పాఠశాలపై చీటింగ్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు.

## పౌరులు తమ హక్కులను వినియోగించుకోవాలి

**- ఎంపీడీవో రామకృష్ణ**

**సూర్య కోరుట్ల రూరల్**



నాగులపేట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొన్న గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ వోదెల రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ పౌరులందరూ తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిచినట్లు మాట్లాడితే చట్టప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేషం మండల విద్యాధికారి, శ్రీనివాస్ కార్యదర్శి రెవెన్యూ సిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ జయంతి

**సూర్య కోరుట్ల రూరల్**



పీడిత వర్గాల గొంతుకగా నిలిచి, గానమే ప్రాణంగా ప్రజా ఉద్యమాల్లో ఉద్యమ స్ఫూర్తిని కొనయాడి సంస్కృతిక విప్లవానికి మార్గం చూపిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ గారి డెబ్బై ఎడవ వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో జాయింట్ కన్వీనర్ వనతడుపుల అంజయ్య,మాజీ సర్పంచులు దారిశెట్టి రాజేష్, దుంపల రాజ నరసయ్య, మాజీ కౌన్సిలర్ పేర్ల సత్యం, నత్తి రాజ్ కుమార్, బొపెల్లి నగేష్, బింగి సంతోష్ పాల్గొన్నారు.

## కుంభమేళాలో జిల్లా వాసుల మిస్సింగ్



**సూర్య జగిత్యాల**

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో జగిత్యాల, కడెం కు చెందిన నలుగురు మహిళలు శుక్రవారం అదృశ్యం అయ్యారు. తప్పిపోయిన నలుగురు మహిళలు 55 సంవత్సరాలపై వారే ఉన్నారు. నలుగురు మహిళలు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తప్పిపోయిన వారిలో జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన నరసవ్వ (55), కొత్త వాడకు చెందిన రాజవ్వ (55), మరో ఇద్దరు కుటుంబ సభ్యులు నిర్మల్ జిల్లా కడెంకు చెందిన బుచ్చవ్వ (65), సత్తవ్వ (55), వీరితో పాటు మరికొద్ది మంది సైతం తప్పిపోయినట్టు సమాచారం. తప్పిపోయిన మహిళలు ఈ నెల 29న కుంభమేళాకు ఒకేసారి 11 మంది మహిళలు వెళ్లారు.

## జగిత్యాలలో జబర్దస్త్ ఫేం వినోదిని సందడి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని విరుపాక్షి గార్డెన్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో జబర్దస్త్ ఫేం వినోదిని సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ఆడి పాడి అలరించారు. వినోదిని అలియాస్ వినోద్‌ను చూసి విద్యార్థులు కేరింతలు కొట్టారు. వినోదిని ఈ షోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**- ప్రతీ కుటుంబానికి మహిళే వెన్నెముఖ**

**తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

ప్రతీ కుటుంబానికి మహిళే వెన్నెముఖ అని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరుపక్షీ గార్డెన్స్‌లో ఆడవారికి ఆదివారం సెలవు కార్యక్రమాన్ని జగిత్యాల సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ మహిళా మణులు వారి కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలబడటానికి వారిని బలోపేతం చేయడానికి నా వంతు పాత్ర నేను నిర్వర్తిస్తున్నాను అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, సమాజంలో మార్పు రావాలంటే మహిళలు ఒక ప్రణాళికా బద్ధమైన కార్యచరణతో ముందుకెళ్లాలన్నారు.ప్రతీ నిమిషం స్త్రీని గౌరవించినప్పుడే నవ సమాజం రూపం దాలుస్తుంది. మహిళ ఒక తల్లిగా, చెల్లిగా, భార్యగా, ఉద్యోగిగా బహుముఖ పాత్రలు పోషిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం, శృతి, నరేష్, శ్రీనివాస్, రామకృష్ణ, గుండేటి రాజు, సత్యం, శశి, ఉషారాణి, రేణుక, కోటగిరి మంగ, విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**సూర్య-కోరుట్ల**



వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడు మోటూరి రాజు అధ్యక్షతన అర్చకులు పాలెపు శర్మ వైదిక నిర్వహణలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ముందుగా పుణ్యాహవాచనం గణపతి పూజ, హెూమం, అనంతరం అమ్మ వారి ఉత్సవ విగ్రహానికి ఫల పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజ, వాసవి మాత పారాయణం చేశారు. ఈ సందర్భంగా వాసవి సీనియర్ సిటిజన్ క్లబ్, వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్ అమ్మవారికి ఒడి బియ్యం, పట్టు వస్త్రాలను భక్తి మేళాలతో ఉరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. కొత్తపెల్లి భాస్కర్, డా. సంపత్ కుమార్ ఉత్సవానికి అన్నదాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు, ముక్క రాము, సంఘ కార్యదర్శి బుడికె శ్రీకాంత్, కోశాధికారి నీలి సంతోష్, వాసవి క్లబ్ ఎలిమిళ్ల మనోజ్, ఎల్లంకి కృష్ణ, సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఓబన్న విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల రూరల్**



మాదాపూర్ గ్రామంలో ని వడ్డెర కాలనీలో ఓబన్న విగ్రహాన్ని శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు ఓబన్న వడ్డెర కుల బలోపేతమే లక్ష్యంగా పోరాడిన మహాయోధుడని, ఇలాంటి వ్యక్తి వడ్డెరకులో జన్మించడం కులానికే గర్వకారణమని కష్టానికి నిదర్శనం ఓబన్న అని, ఈ తరం వారు ఉన్నంత విద్యావంతులుగా ఎదగాలని ఓబన్న ఆశయాలు నెరవేర్చాలని మీరు పడిన కష్టాలకు స్వస్తి పలకాలని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేష్, మాజీ జెడ్పిటిసి రాజేష్ లావణ్య, మాజీ ఎంపిటిసి కోట నారాయణ, మాజీ సర్పంచ్ అంజయ్య, చీటి వెంకట్రావు, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు, వడ్డెర కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి అందజేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన తరల్ల హిమశ్రీ, అనారోగ్య కారణంగా హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొరవతో ప్రభుత్వం నుండి మంజూరు అయినా 1,50,000 ఎల్ఓసిని లక్ష్మణ్ కుమార్, శుక్రవారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో హిమశ్రీ కుటుంబానికి అందజేశారు. హిమశ్రీ కుటుంబ సభ్యులు లక్ష్మణ్ కుమార్‌కి ధన్యవాదాలు తెలియజేశారు.

**మాజీ మున్సిపల్ చైర్మన్‌లను**

## సన్మానించిన మాజీ మంత్రి కేటీఆర్

**సూర్య ధర్మపురి**



ఇటీవల తమ 5 సంవత్సరాల పదవి కాలాన్ని ముగించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ లను మున్సిపల్, ఐటి శాఖ మాజీ మంత్రి కేటీఆర్ శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ధర్మపురి పట్టణానికి ఎన్నో నిధులు కేటాయించి పట్టణ అభివృద్ధి కి సహకరించిన మాజీ మంత్రి కేటీఆర్‌కు ధర్మపురి మున్సిపల్ మాజీ చైర్మన్ సంగి సత్యమ్మ కృతజ్ఞతలు తెలుపుతూ ధర్మపురి పట్టణ ప్రజల తరుపున శ్రీ లక్ష్మినరసింహా స్వామి వారి చిత్రపటం, స్వామి వారి ప్రసాదం అందజేశారు.

# బీడీ వర్కర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య- కోరుట్ల**

తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ నూతన కమిటీకి రాష్ట్ర అధ్యక్షులుగా బి గోవర్ధన్ ప్రధాన కార్యదర్శిగా సుతారి రాములు రెండవ సారి ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర రెండవ మహాసభలు జనవరి 31న రెండు రోజులపాటు కోరుట్లలో జరిగినవి రెండవ రోజు సి ప్రభాకర్ భవన్ లో ముందుగా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు బీడీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎండి మౌలానా అరుణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మహాసభలలో నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపె డుతున్న బడ్జెట్ తొలి రోజున బీడీ పరిశ్రమపై జిఎస్టి పన్నులను పెంచవద్దని బీడీ కార్మికులకు కనీస పెన్షన్ 5000 రూపాయలు పెంచాలని పిఎం ఆవాస్ యోజన పథకం ద్వారా అరులైన బీడీ కార్మికులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని బీడీ



కార్మిక సంక్షేమ నిధి ద్వారా అందిస్తున్న పథకాలు యధావిధిగా కొనసాగించాలని నోట్ల రద్దు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తు కార్మికుల కూలీ డబ్బు బ్యాంకు ఖాతాలో కాకుండా బీడీ కంపెనీ నుండి కార్మికులకు నేరుగా చేతుకు అందించాలని వీడిఏ పతి పాయింట్ కు గతంలో పది పైసల ఉండగా దానిని 20 పైసలకు పెంచాలని నెలలో 26 రోజులు పని కల్పించాలని అనేక సమస్యలపై ఈ మహాసభలలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు .అలాగే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని స్థలం ఉన్న పేదలకు 5 లక్షల ఆర్థిక సహాయం వెంటనే అమలు చేయాలని అలాగే బీడీ కార్మికుల కు ఖతాఫ్ డేటును తీసివేసి 2014 నుండి పిఎఫ్ పొందిన బీడీ కార్మికులు అందరికీ జీవన భృతి 2016 నుండి 4000 రూపాయలు పెంచుతా మన్న గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే అమలు చేయాలని లేనియెడల స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ మున్సిపల్ ఎన్నికలలో ఓటు ద్వారా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఎండి మౌలానా, రాష్ట్ర అధ్యక్షులుగా బి గోవర్ధన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుతారి రాములు, ఉపాధ్యక్షులుగా కొక్కుల శాంత, కెవి అనసూయ, కె గోదావరి సహాయ కార్యదర్శులుగా బత్తిని సదానందం, ఎస్ భానుచందర్ తీరునారి లక్ష్మణ్, కోశాధికారిగా ఎండి ముక్రం, కార్యవర్గ సభ్యులుగా కదారి రాములు,అజ్జ వేణు,తోట బిక్షపతి, వై ఓమయ్య,ఎండి కాసిం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యారులకు భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్ష ఫిజికల్ సైన్స్ ఫోరం రాయికల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి పరీక్షలో ఏ.హర్షవర్ధన్ బాలికల ఉన్నత పాఠశాల రాయికల్ మొదటి స్థానాన్ని,జి.అక్షయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ రెండవ స్థానాన్ని,బి.ఆర్థిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూట పెల్లి మూడవ స్థానాన్ని సాధించారని ఉపాధ్యాయ సంఘ నాయకులు తెలిపారు. విజేతలకు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, హెచ్ఎంలు కే శ్రీనివాస్,బి రమేష్ చేతుల మీదుగా బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతిభ పరీక్షల ద్వారా విద్యార్థులలో ఉన్న శక్తి, సామర్థ్యాలు బయటికి వచ్చి మరింత మెరుగుపడతాయని,విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని ఆయన అన్నారు.ఇట్టి పరీక్షను నిర్వహించిన ఫిజికల్ సైన్స్ ఫోరం రాయికల్ మండల శాఖను ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులందరినీ వక్తలు అభినందించారు.ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ముక్కెర శేఖర్, చిలువేరు విజయ్, సిహెచ్ మల్లేశం, పొన్నం రమేష్, బొల్లె చిన్నయ్య, ఏ జీవన్ రెడ్డి,వేముగంటి గిరిధర్,పద్మ,రవీందర్, శంకరయ్య,నరేష్,రమేష్,స్వామి,రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండల కేంద్రంలోని బతుకమ్మ కుంట వద్ద ఓ యువకుడు ద్వి చక్ర వాహనం అదుపు తప్పి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. బీర్పూర్ మండలంలోని కొల్వాయి గ్రామానికి చెందిన మెసు రమేష్ అనే యువకుడు స్నేహితునితో కలిసి జగిత్యాల జిల్లా కేంద్రానికి వ్యక్తి గత పనిపై వెళుతుండగా సారంగాపూర్ మండల కేంద్రంలోని బతుకమ్మ వద్దకు రాగానే రాజు నడుపుతున్న ద్వి చక్ర వాహనం అకస్మాత్తుగా అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న కరెంట్ స్థంభానికి తాకడంతో రాజుకు తీవ్ర గాయాలయ్యాయి.గమనించిన వాహన చోదకులు ప్రైవేటు వాహనంలో చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా బతుకమ్మ కుంట వద్ద రోడ్డుపై ఫోటోల చిత్రీకరణతో వాహనదారులకు ఇబ్బందులు కలగడంతో పాటు అప్పుడప్పుడు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు పేర్కొంటున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని ఉండేడ గ్రామంలో శుక్రవారం పోతు ప్రభాకర్ కూతురు పల్లవి కిషోర్ వాహ మహోత్సవంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగుల ఆందోళనబాట

**సూర్య, రాయికల్**



మూడు నెలల పెండింగ్ వేతనాలు,పే స్కేల్ అమలు ఇతర డిమాండ్ల కోసం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఆదేశాల మేరకు రాయికల్ మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు.ఈనెల 29న జిల్లావ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంపీడీవోలకు వినతి పత్రాలు సమర్పించారు. ఫిబ్రవరి 1న పెన్ డౌన్,షట్ డౌన్ 12 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 2023 మార్చి 18న గత ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేసి,ఉపాధిహామీ ఉద్యోగులను విస్మరించిందని వాపోయారు. అప్పటినుండి ఉద్యోగులు ఆందోళనలు చేస్తుండగా కాంగ్రెస్ బాసటగా నిలిచిందని,ఆ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నుండి సమ్మె చేపట్టాలని భావించినప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు నేపథ్యంలో విధులు నిర్వహిస్తూనే నిరసన తెలుపాలని నిర్ణయించినట్లు జేఏసీ ఉద్యోగులు తెలిపారు.ఇకనైనా ప్రభుత్వం ఉపాధిహామీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ దివ్య,కంప్యూటర్ ఆపరేటర్లు చిలుముల వేణు,అమర్, టెక్నికల్ అసిస్టెంట్లు విజయ్ కుమార్, వీణారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉండేడ గ్రామ సాగు నీటికి, శాశ్వత పరిష్కారం

**సూర్య ఎండపల్లి**

వేమునూర్ పంప్ హౌస్ నుండి కెనాల్ ద్వారా ఉండడ చెరువును నింపి గ్రామాన్ని సస్యశ్యామలం చేస్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామానికి వచ్చిన ప్రభుత్వ విప్ గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత తనదేనని, శాశ్వత పరిష్కారం చూపిస్తామని వేమునూరు పంప్ హౌస్ నుండి లిస్టు ద్వారా ఉండెడ గ్రామ చెరువు నింపి సాగునీరు అందించేందుకు పూర్తి సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.అలాగే గ్రామంలో మొహర్రం పండుగ జరుపుకోవడానికి మసీద్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.గ్రామానికి వచ్చే కెనాల్ వెంబడి గ్రామస్తుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం చేపడతామని దానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## పౌర హక్కులకు విగాథం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

**సూర్య,రాయికల్**




రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో రెవిన్యూ అధికారుల సమక్షంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యూమ్ హాజరై మాట్లాడుతూ సమాజంలో పౌరులందరూ ఒక్కటేనని ఒకరినొకరు గౌరవించుకోవాలని అన్నారు.పౌరుల హక్కులకు విగాథం కలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిర్థవార్ బి.దేవదాస్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలి

**- ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ హైమాది**

**సూర్య-కథలాపూర్**



అంగాన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ హైమది అన్నారు. మండలంలోని తాండ్రియాల అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం మండల స్థాయి సమావేశంకు హాజరై మాట్లాడారు. చిన్నారులకు ఆటపాటలతో భోధన చేయాలని ఆంగాన్ వాడి ఉపాధ్యాయులకు సూచించారు. అదే విధంగా గర్భిణులకు, భాలింతలకు ఆరోగ్య సలహాలు అందించాలని, పిల్లల పెరుగుదల, ఆరోగ్య పరిస్థితిని గమనించాలని అన్నారు.ఈ సమావేశంలో అంగాన్ వాడి టీచర్లు సునీత,వనిత, రమ, వరలక్ష్మి, స్వరూప రాణి, నన్నపు లక్ష్మి, జలజ, అనుష భారతి, పద్మాంజలి, రజిత తదితరులు ఉన్నారు.

## కోరుట్ల డిపో ప్రమాద రహిత డ్రైవర్లకు సత్కారం

**సూర్య-కోరుట్ల**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2025 లో భాగంగా చివరి రోజు సురక్షితంగా డ్రైవింగ్ చేసి ప్రమాదరహిత డ్రైవర్లుగా నిలిచిన ముగ్గురు డ్రైవర్ ఉద్యోగులు.రాజలింగం, యూసుఫ్, శేఖర్‌లకి కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ శాలువాలతో సత్కారం చేసి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ గంగారం, ట్రాఫిక్ సుపరిడెంట్ వర్జిలాల్, మెకానికల్ అసిస్టెంట్ ఫోర్ మెన్ షాధిక్ ఆలీ,అకౌంట్స్ డిప్యూటీ సూపరిడెంట్ బాబు, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని ఉండేడ గ్రామంలో శుక్రవారం పోతు ప్రభాకర్ కూతురు పల్లవి కిషోర్ వివాహమహోత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు.ఉమ్మడి వెల్గటూర్ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మద్దుల గోపాల్ రెడ్డి, బాలసాని మల్లేశం, కందికట్ల రాజేష్, గుండ సదానందం, ఆవుల తిరుపతి, గంధం లడ్డు, పోతు సుధాకర్, తుడిచెర్ల నవీన్, పోతు మల్లయ్య, చిలుక శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాల్ రైటింగ్స్ తొలగించాలి

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఎన్నికల నియమావళిలో భాగంగా ఎంపీడీవో గంగాధర్ వాల్ రైటింగ్స్ తొలగించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో వాల్ రైటింగ్స్, విగ్రహాలను ముసుగు వేస్తున్నట్లు తెలిపారు.మండలంలో పకడ్బందీగా ఎన్నికల నియమావళిని అమలు చేయనున్నట్లు తెలిపారు.పెంబట్ల గ్రామంలో మురుగు కాలువలు పరిశీలించారు.ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ కొలపాక రాజు ఉన్నారు.

## వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని వాసవి మాత ఆలయంలో శుక్రవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు కుంకుమ పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంప ఆనందం, కార్యదర్శి పిప్పరీ గంగాధర్, మహిళా అధ్యక్షురాలు జిల్లా లావణ్య, ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి సప్న,కోశాధికారి అయిత మాధవి తోపాటు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యరంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

### - ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా ఉంటా - మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించండి

### - అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**సూర్య కరీంనగర్**

రానున్న పట్టవద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకు కృషి చేస్తానని కరీంనగర్ -అదిలాబాద్ -నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు..శుక్రవారం కరీంనగర్ జిల్లాకేంద్రంలో పలువురు పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నాననివెల్లడించారు.. అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా నేను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశాను.అన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంధాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తాననిఅన్నారు.. పట్టభద్రుల సంక్షేమానికి , ఉద్యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్థంగా సేవ చేయడానికి



ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు..తనను భారీ మెజారిటీతో గెలిపించాలనికోరారు . ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న హెల్త్ కార్డు తో పాటు మినిమం బేసిక్స్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాలు నిధులు విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్నలానిధుల విడుదలకు సహకరిస్తానని వెల్లడించారు.. నిరుద్యోగుల సమస్యల నిర్మూలించేందుకు ఒక సదుద్దేశంతో పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..తెలంగాణ రాష్ట్రవ్యాప్త ంగా ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు.. నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ ఉద్యోగ రూపకల్పనలో భాగస్వామ్యం అవుతూ ఒక పెద్దన్న పాత్ర పోషిస్తానని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను అమలు చేసే విధంగాకృషి చేస్తానని పేర్కొన్నారు .. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో VNR e-CLASSES ధ్వారా ఆన్ లైన్ లో వీడియో క్లాసెస్ , టెస్ట్ పేపర్లు,స్టడీ మెటీరియల్ ను అందచేయడం జరుగుతుందని.. ఈ యాప్ ను డౌన్ లోడ్ కోసం క్యూ ఆర్ కోడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ...రానున్న రోజుల్లో గ్రంధాల యాల్లో,బీసీ స్టడీ సర్కిల్ లో తన వంతుగా మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తానని తెలిపారు.. ఎమ్మెల్సీగా గెలిచినా తరువాత నిరుద్యోగ యువత కోసం ప్రతి జిల్లా కేంద్రంలో VNR ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని తెలిపారు..రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి

### - కలెక్టర్ పమేలా సత్పతి - ఎస్ఆర్ఆర్ కాలేజీ నుంచి సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్ ర్యాలీ

### - ముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ లో జెండా ఊపి హెల్మెట్ ర్యాలీని రోడ్ సేఫ్టీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం గీతా భవన్ వద్ద ఉన్న సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్కస్



గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అతివేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడవద్దు అన్నారు. వాహనదారులు తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రతినెల అవగాహన కల్పించాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ చాహత్ బాజ్ పేయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీటీసీ పురుషోత్తం, డీటీఓ శ్రీకాంత్ చక్రవర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా డీటీవో లక్ష్మణ్, ఎంవీఐలు రవికుమార్, వంశీధర్, ఏఎంవీఐలు హరిత యాదవ్, స్రవంతి, ఆర్టీసీ, ఎక్సైజ్ శాఖ, ట్రాన్స్ పోర్ట్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, సిబ్బంది, పలువురు వాహనదారులు, ఎన్ సీ సీ కేడేట్లు పాల్గొన్నారు.

### వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో పారమిత హెరిటేజ్

# పాఠశాల విద్యార్థుల అంతర్జాతీయ టెడ్ ప్రసంగం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల యొక్క టెడ్ ఎడ్ క్లబ్ ప్రసంగాలు తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ లోని వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వాగేశ్వరీ విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ డా.జి.శ్రీనివాస్ రెడ్డి, పారమిత విద్యాసంస్థల అధినేత డా.ఇ.ప్రసాద రావు ముఖ్య అతిధులుగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు 8 వ తరగతికి చెందిన విద్యార్థులు పి.తను శ్రీ "శారీరక భాష", ఎ.స్నితిక "ఆలోచనలకు ఎప్పటికీ విశ్రాంతి లేదు" , సి.లాలిత్య "సమాచార గోప్యత", సయ్యద్ జక్వాన్ "కృత్రిమ మేధ", 9 వ తరగతికి చెందిన యస్.అక్షయసాయి "నృత్యం సమాజాన్ని ఎలా సానుకూలంగా ప్రభావితం చేస్తుంది", యం.అను శ్రీ "ఎంపిక చేసుకునే కళ" అనే అంశాలపై వారి యొక్క టెడ్ టాక్స్ ని అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వాగేశ్వరీ విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ డా.జి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల దశలోనే విద్యార్థులు ప్రపంచ వేదికపై మాట్లాడేలా శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న పారమిత విద్యాసంస్థలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి వాగేశ్వరీ విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ డా. జి.శ్రీనివాస్ రెడ్డి




పారమిత విద్యాసంస్థల అధినేత డా.ఇ.ప్రసాద రావు, టెడ్ క్యురేటర్ కె. హన్మంతరావు, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు అనూకర్ రావు, టి.యస్.వి.రమణ, వాగేశ్వరీ విద్యాసంస్థల డైరెక్టర్లు డి.శ్రీనివాస్ రెడ్డి, వి.వినోద్ , సి.హెచ్.ప్రకాష్ రెడ్డి, ప్రినిపాల్ సి.హెచ్.శ్రీనివాస్ రావు, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భద్రకాళి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



వరంగల్ జిల్లాలోని భద్రకాళి అమ్మవారిని శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించు కున్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం ఆయనను అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలి

### - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఫిబ్రవరి 10న నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని ఒకటి నుంచి 19 ఏళ్ల లోపు వారందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి తో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో చదివే విద్యార్థులతో పాటు వలస కూలీల పిల్లల వివరాలతో జాబితా తయారు చేసి మాత్రలు అందించాలని పేర్కొన్నారు. నిర్దేశించిన మోతాదు ప్రకారం ఆల్బెండజోల్ మాత్రలు మింగిన వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో తిరుగుతూ నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోకుంటే కలిగే నష్టాలను అన్ని విద్యాసంస్థల్లో వివరించాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు హ్యాండ్ వాష్, గోర్లు కత్తిరించుకోవడంపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిదా, డీడబ్ల్యువో సబిత, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన జిల్లా ఎస్పీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకాంక్షించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ పొందిన అధికారులను ఆయన సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. పోలీస్ డిపార్ట్మెంట్ లో 33 సంవత్సరాలు జూనియర్ అసిస్టెంట్ నుండి సూపరింటెం డెంట్ గా విధులు నిర్వహిచిన కళాధర్, కానిస్టేబుల్ నుండి ఏ. ఎస్.ఐ గా ప్రస్తుతం ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన కిషన్ రావు,కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా ప్రస్తుత డిసిర్బి లో విధులు నిర్వహిస్తున్నా సాంబాశివరావులకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పోలీస్ శాఖలో అందించిన సేవలు మిగతా వారికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు తోనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. పదవీ విరమణ పొందిన అధికారులకు వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాల ని సిబ్బందికి సూచించారు.ఎటువంటి అవసరం ఉన్నా పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మహిళ మృతి

**సూర్య ధర్మపురి:**



ద్విచక్ర వాహనం పైనుండి కిందపడి మహిళ మృతి చెందిన సంఘటన తో ధర్మపురిలో విషాదం నెలకొంది. ధర్మపురి పట్టణానికి చెందిన పసుపునూటి భారతి ద్విచక్ర వాహనంపై ధర్మపురి నుండి కరీంనగర్ వెళుతున్న మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి కింద పడటంతో తీవ్ర గాయాలై మృతి చెందినట్లు సమాచారం.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపండి

## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని**



పోలీసు శాఖలో సుదీర్ఘంగా పనిచేసే సమర్థవంతంగా విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బంది ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో ఆనందంగా, సంతోషంగా గడపాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్ ఏసిపి ఎస్.సుందర్ రావు, మహిళా సబ్ ఇన్స్పెక్టర్ శారద తో పాటు మిగతా వారిని సీపీ తన కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఏఆర్ ఏసీపీ సుందర్ రావు 1985 లో ఏఆర్ కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి సంఘ విద్రోహశక్తులతో పోరాడి యాంటి ఎక్స్ట్రిస్ట్ ఆపరేషన్ లను సమర్థవంతంగా నిర్వహించి పోలీసు ప్రతిష్టను మరింతగా పెంచారని అభినందించారు. యాంటి ఎక్స్ట్రిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలక పాత్రను పోషించి 39 సంవత్సరాల,9 నెలల, 1 రోజు విధులు విజయవంతంగా పూర్తిచేసి పదవి విరమణ పొందడం జరుగుతుందని తెలిపారు. పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ఎప్పుడు ఏ అవసరం వచ్చిన కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు వామన మూర్తి, సంపత్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, సరిత, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం,స్వామి పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ పోస్టుల పొడిగింపులో సందిగ్ధం?

### - రాజకీయ "క్రీ" నీడలో కొనసాగుతున్న సింగరేణి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో డైరెక్టర్ పోస్టుల పొడగింపులో సందిగ్ధం నెలకొంది. సింగరేణి సంస్థలో కీలకమైన డైరెక్టర్(ఆపరేషన్స్) పోస్ట్‌లో ఎన్.వి.కె. శ్రీనివాస్ కొనసాగుతుండగా గత మూడు నెలల క్రితం నుండి ఆయన విధులకు హాజరు కావడం లేదు. దీంతో డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా డైరెక్టర్(పిఅండ్పి) జి.వెంకటేశ్వర రెడ్డికి డైరెక్టర్(పా)గా అదనపు బాధ్యతలు అప్పగించారు. శుక్రవారం(జనవరి-31)తో వీరి పదవీకాలం ముగిసింది. డైరెక్టర్ జి.వెంకటేశ్వర రెడ్డికి మరో ఆరు నెలలు ఉండగా పొడిగింపు రాకపోవడంతో ఆయన సంస్థలో కొనసాగే సూచనలు కానరావడం లేదు. ప్రస్థుతం డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు ఆగస్టు వరకు పదవిలో కొనసాగుతారు. డైరెక్టర్‌ల పొడగింపు రాకపోవడంతో సంస్థలో శనివారం నుంచి సందిగ్ధం నెలకొనే పరిస్థితి ఉంది. ఎవరు ఉంటారు ఎవరు పోతారనే సింగరేణి అధికారులు, ఉద్యోగులలో నెలకొంది. కాగా డైరెక్టర్ పోస్ట్ కోసం కొప్పుల వెంకటేశ్వర్లు, దుర్గం రాంచందర్, ఎల్.వి.సూర్యనారాయణ, తదితరులను ఇంటర్వ్యూలకు పిలిచిన ఎంపిక ఫలితం శూన్యం.

## మహిళల రక్షణకు షీటీంలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మహిళల రక్షణ కోసం షీ టీంలు ఏర్పాటు చేసినట్లు షీ టీమ్ ఇంచార్జ్ ఎస్. లావణ్య తెలిపారు. పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థలకు షీ టీంలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, ఆంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలలో, జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరం నిఘా ఉంచుతుందని పేర్కొన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థినిలు 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుదర్శనం, ఇంచార్జి మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్ పై నుండి పడి వృద్ధురాలు మృతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని నవోదయ స్కూల్ వద్ద బైక్‌పై నుండి జారిపడి జగిత్యాల జిల్లా ధర్మ పురికి చెందిన పసుపునుటి భారతి(60) అనే మహిళ శుక్రవారం మృతి చెందింది. చొప్ప దండి ఎస్ ఐ గొల్లపల్లి అనూష తెలిపిన వివరాలు ప్రకారం భారతి తన భర్త దుబ్బయ్య ను నగునూరులోని హాస్పిటల్లో చూడడానికి కొడుకు చంద్రశేఖర్ నడిపే బైక్ పై వెనకాల కూర్చొని వెళ్తుంది. చొప్పదండిలోని నవోదయ విద్యాలయం దగ్గర బైకుకి మేక పిల్ల అడ్డంగా రాగా చంద్రశేఖర్ ఆకస్మాత్తుగా బ్రేకులు వేయటంతో భారతి రోడ్డు మీద పడిపోయింది. దింతో భారతి తల ముందు భాగంలో బలమైన దెబ్బ తగిలింది. స్థానికులు చికిత్స నిమిత్తం 108లో ప్రభుత్వ అసుపత్రికి తరిలించగా అప్పటికే ఆమే మరనించినట్లు డాక్టర్లు తేలిపారు. భారతి రెండవ కుమారుడు పసుపునూటి రాజశేఖర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

## అంతర్గాం ఎంపీడీవో అకాల మరణం పట్ల సంతాపం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అంతర్గాం మండలం ఎంపీడీఓ ఎంఏ అబ్దుల్ అలీమ్ శుక్రవారం అకాల మరణం చెందడం పట్ల కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అంతర్గాం ఎంపీడీవో అబ్దుల్ అలీమ్ మృతి చెందడం బాధాకరమని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో కలకోటి రామ్మోహన్ చారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన చారి, ఎం పి ఓ బేరి కిరణ్ యాదవ్, ఏపీవో మంజుల,సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాల కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు సంపత్, సతీష్, సునీల్ అటెండర్లు శ్రీనివాస్, సారయ్య, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల ప్రధానకార్యదర్శిగా వీరవేని తిరుపతి యాదవ్

**సూర్య కోనరావుపేట**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పరశురాం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని నియమిస్తూ శుక్రవారం నియామక పత్రాలు అందజేశామని జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కీసరి శ్రీనివాస్ తెలిపారు.మండల ప్రధాన కార్యదర్శిగా వీరబోయిన తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షులుగా వంగల భూమేష్ గౌడ్, కార్యదర్శిగా బోయిని శ్రీనివాస్ ను నియమించామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మ్యాకల పరుశురాం మాట్లాడుతూ....బిసిలకు చట్ట సభల్లో ప్రత్యేక రిజర్వేషన్లు లేవని, నూటికి 55 శాతం మంత్రిత్వ శాఖలు లేవని పేర్కొన్నారు.
చట్ట సభల్లో బిసిలు ఉన్నప్పుడే విద్య ఉద్యోగ,రాజకీయ రంగాలలో తమ వాటాలు దక్కే అవకాశాలు సాధించుకుందామన్నారు.బిసి లంతా ఏకతాటిపైకి వచ్చి బిసిల హక్కులకోసం పోరాటం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, బిల్లా వెంకట్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షులుగా చర్లపల్లి వామన్ నియామకం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షులుగా చర్లపల్లి వామన్ ను నియమించి, నియామక పత్రం అందజేసినట్లు బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ సూచనలతో,పార్టీ అభివృద్ధి కై మండల ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తగా,అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో భాజపా విజయాలకు కీలక పాత్ర పోషించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళం వేసిన రెండిళ్లలో చోరీ..

### - 3 తులాల 5గ్రా.ల బంగారం, 58 తులాల వెండి, రూ.60 వేల నగదు అపహరణ

**సూర్య గంభీరావుపేట**



తాళం వేసిన రెండీళ్లలో దొంగలు పడి మూడున్నర తులాల బంగారం 68 తులాల వెండి ఆభరణాలు, రూ.60 వేల నగదు దోచుకెళ్ళారు. ఈ ఘటన గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గజ సింగవరం గ్రామానికి చెందిన బాల్నర్సు శ్రీకాంత్ అనే వ్యక్తి అమ్మ అనారోగ్యం బాగా లేనందున ఇంటికి తాళం వేసి ఆసుపత్రిలో ఉంటున్నారు. శుక్రవారం ఉదయం వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉండడాన్ని గమనించి, లోపలికి వెళ్లి చూడగా బెడ్రూంలోని దుస్తులు చిందరవందరగా పడి ఉన్నాయి బీరువాలో చూసేసరికి మూడున్నర తులాల బంగారం 68 తులాల వెండి ఆవరణలు 60 వేల రూపాయల నగదు కనిపించలేదు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.అదేవిధంగా అదే గ్రామానికి చెందిన బాయిని బాలయ్య కొత్త ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నాడు. పాత ఇల్లుకు తాళం వేసి ఉండడంతో పాత ఇల్లు తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి అల్మారి కూడా పగలగొట్టి వస్తువులను చిందరవందర చేశారు.



విలువైన వస్తువులు ఏమీ పోలేదని బాధితులు తెలిపాడు. డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శిం చిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలు దాసరి సాయి కుమార్ తమ్ముడి కుమారుడు సాకేత్ వర్మకు ఇటీవలే హార్ట్ స్టంట్ చేయించుకుని డిశ్చార్జ్ కాగా వారిని, పెంచికల్ పేట్‌కు చెందిన సిరారపు శ్రీకాంత్ ఫ్యామిలీ ప్రమాదంలో గాయ పడగా వారి కుటుంబాన్ని, అనారోగ్యంతో బాధపడుతున్న ఎద్దు రాజయ్య, తాటికొండ రాజయ్య లను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. జూలపల్లి గ్రామానికి చెందిన ముక్కెర శ్రీనివాస్, మద్దూరి గట్టయ్య, పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన ఇరుగురాల పోచమ్మ, మబ్బు భీమయ్యలు ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కమాన్ పూర్ మండల మాజీ ప్రజా ప్రతి నిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

## మంథని డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు

**సూర్య మంథని**



మంథని ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మంథని గవర్నమెంట్ హాస్పిటల్ చీఫ్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన డ్రైవర్‌లకు ప్రమాదాలు జరగకుండా డ్రైవింగ్ చేయడంలో మరియు ఆరోగ్యపరమైన, విలువైన సలహాలు, సూచనలను అందజేశారు. అలాగే డిపో మేనేజర్ వి.శ్రవణ్ కుమార్ కూడా డ్రైవర్ లకు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడంలో విలువైన సూచనలను చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ప్రమాధరహిత డ్రైవింగ్ చేసిన డ్రైవర్లు జె.డి. నాయక్, కె.అశోక్, జి.లక్ష్మణ్‌లను శాలువా, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానిం చారు. ఇట్టి కార్యక్రమం లో డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ఎంజెల్, ఎల్ హెచ్. శ్రీనివాస్, ఆర్ హెచ్ సి.వెంకటేశ్వర్లు, ఎస్ డి ఐ. గోపాల్, సూపర్వైజర్‌లు,సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుటుంబ తీసుకున్న నిర్ణయం వల్ల ఇద్దరికీ చూపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలో నివాసం ఉండే మాదారపు కేశవరావు కూతురు మాదారపు మమత సంస్మరణ సభ వారి స్వగృహంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ మరియు సదాశయ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన లయన్స్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్స్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి మరియు సదాశయ ఫౌండేషన్ తరపున నూక రమేష్, కొండ సమ్మయ్య హాజరై మాట్లాడుతూ కేశవరావు తమ కూతురు తమ నుండి భౌతికంగా దూరమైన ఇద్దరు అందులకు చూపు ప్రసాదించి ప్రపంచాన్ని చూసేలా చేసిందన్నారు. వారు బాధలో ఉండి కూడా గొప్పగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని, దీనికి సహకరించిన కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి వారు పంపిన అభినందన పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, సభ్యులు అల్లంకి రామారావు, సత్య రెడ్డి, మేకల మారుతి యాదవ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, రాజశేఖర్ రెడ్డి, అరెండ ప్రకాష్, సురేందర్ రావు, శ్రీకాంత్ రావు, బుడిగే క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## కలవచర్ల గ్రామానికి రెండు ఎంపీటీసీ సీట్లను కేటాయించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి రెండు ఎంపీటీసీ సీట్లను కేటాయించాలని ఎంపీడీవో బద్రి శైలజ రాణి కి వివిధ పార్టీలకు చెందిన నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. సుమారు 4800 ఓట్లు, సుమారు పదివేల జనాభా గల కలవచర్ల గ్రామంకి రెండు ఎంపీటీసీ సీట్లను కేటాయించడం వల్ల మరొక నాయకునికి రాజకీయ సేవ చేసే అవకాశం లభిస్తుందని, అంతేకాకుండా ప్రజాపాలన కూడా సులభతరం అవుతుందన్నారు. ఇంతకన్నా ఓట్లు తక్కువ ఉన్న గ్రామ పంచాయతీలకు రెండేసి, మూడేసి ఎంపీటీసీ సీట్లు ఉన్నాయని, కలవచర్ల గ్రామానికి మాత్రం ఒకే ఎంపీటీసీ సీటు ఉండడం వలన ప్రజలకు, పాలకునికి కష్టతరమవుతుందని కావున ఇప్పుడు ఎంపీటీసీ సీట్లను పెంచే అవకాశం ఉన్నందున ఈ విషయాలన్నిం టిని దృష్టిలో పెట్టుకొని ఇంకొక అదనపు ఎంపీటీసీ సీటును కలవచర్ల గ్రామంకు కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీఎస్పీ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ జనగామ రవి కుమార్, బిజెపి పార్టీ రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, కలవచర్ల బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శేఖర్, టిఆర్ఎస్ నాయకులు మల్యాల మోహన్ గౌడ్, కలవచర్ల గ్రామానికి చెందిన ఓటర్లు పాల్గొన్నారు.

## సింగరేణి ఈపి ఆపరేటర్ ఆత్మహత్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీకి చెందిన సింగరేణి ఈపి ఆపరేటర్ ఉప్పుల సంతోష్ శుక్రవారం తెల్లవారుజామున కరీంనగర్ లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇటీవలే మణుగూరు నుండి ఆర్జీ-3 డివిజన్ కు బదిలీ పై వచ్చారు. కరీంనగర్ లో ఉంటున్న భార్య దగ్గరికి వెళ్ళాడు. అక్కడే ఆత్మహత్య చేసుకున్నారు. రెండు రోజుల్లో విధుల్లో చేరే సమయంలో ఈ సంఘటన జరగడం స్థానికంగా కలచివేసింది.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని ఘన్ముకుల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగిడి రామ్ రెడ్డి కుమారుని వివాహాది శుభకార్యానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, శీలం సురేందర్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు కామెడీ శ్రీపతి రెడ్డి, మాదాసు సునీల్, రషీద్, పత్తి సమ్మిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, హరీష్ రెడ్డి, జగన్ రెడ్డి, వీరయ్య గౌడ్, ఉపేందర్ రెడ్డి, సతీష్ యాదవ్, మోహన్ రెడ్డి, బోయిని విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

### రాజన్న ఆలయంలో

## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు వీడ్కోలు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రధానార్చకులు శ అప్పాల బీమా శంకర శర్మ, ఆలయ పర్యవేక్ష కులు బండారి తిరుపతిరావు, జూని యర్ అసిస్టెంట్ కాసర్ల లక్ష్మయ్య, వాచ్మెన్, హెల్పర్ రేగుల రవీందర్ లుపదవి విరమణ పొందగా,శుక్రవారం ఆలయం సాంస్కృతిక కళామందిరంలో ఈవో కె.వినోద్ రెడ్డి ఘనంగా సన్మానించి, పదవీ విరమణ వీడ్కోలు పలికారు. అనంతరం అర్చకులు వేద పండితులు వేదోక్త ఆశీర్వచనంతో పాటు లడ్డు ప్రసాదం, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.అనంతరం ఆలయ ఉద్యోగుల సంఘం సభ్యులు, ఆలయ అధికారులు సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని ఈవో గుర్తు చేసుకున్నారు. పదవి విరమణ పొందిన అర్చకులు, ఉద్యోగుల సేవలు మరువనివని కొనియాడారు. రాజన్న ఆశీ స్సులతో సుఖ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రావణ్,జయ కుమారి,ఏఈ రామకృష్ణ రావు,పర్యవేక్షకులు వరి నరసయ్య,గుండు నరసింహమూర్తి, పూజిత,శ్రీనివాస్ శర్మ,గోలి శ్రీని



వాస్,జూనియర్ అసిస్టెంట్ కూర గాయల శ్రీనివాస్, ఆలయ అర్చక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

### హత్య కేసులో

## జీవిత ఖైదు జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి కమాన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కోల తిరుపతికి శుక్రవారం గోదావరిఖని అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి టి. శ్రీనివాస రావు హత్య కేసులో జీవిత ఖైదు జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు. 06-11-2020 రోజున జూల పల్లి గ్రామానికి చెందిన కోల స్వరూప ను తన భర్త కోల తిరుపతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో గొంతు నులిమి హత్య చేశాడని మృతురాలి తమ్ముడైన కన్నం రాజేందర్ ఫిర్యాదు చేశారు. అప్పటి కమాన్పూర్ ఎస్ఐ పుప్పాల శ్యామ్ పటేల్, సిఆర్ నెంబర్ 111/2020 U/sec.302 ఐపిసి కింద కేసు రిజిస్టర్ చేశారు. అప్పటి గోదావరిఖని 2వ పట్టణ సిఐ కె.లక్ష్మీ నారాయణ దర్యాప్తు చేసి దర్యాప్తు నివేదిక కోర్టులో దాఖలు చేయడం జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. జ్యోతి రెడ్డి సాక్షులను ప్రవేశ పెట్టగా విచారణ అనంతరం నేరస్థునిపై నేరం రుజువు కాగా గోదావరిఖని అడిషనల్ జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి టి. శ్రీనివాస రావు నిందితుడికి జీవిత ఖైదు జైలు శిక్ష, మరియు రూ.1000/- జరిమానా విధించడం జరిగింది. నిందితుడికి శిక్ష విధించడంలో కృషిచేసిన గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ నక్క ప్రసాదరావు, కమాన్పూర్ ఎస్ఐ కె.ప్రసాద్, కోర్టు లైజన్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ కె.శంకర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎస్.అశోక్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఏం.శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి చేతన, గోదావరిఖని ఏసిపి మడత రమేష్లు అభినందించారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వైద్య అధికారులను ఆదేశించారు. గంభీరావుపేట మండలం గోరంటల గ్రామ శివారులో కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు సిరి సిల్లకి వస్తుండగా, గోరంటాల బ్రిడ్జి మూల వద్దకు రాగానే బ్రేకులు ఫెయిలై ఎదురుగా ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది.

## ఆపదలో అండగా సీఎం సహాయనిధి

**- 15మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేత**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్**

**సూర్య గంభీరావుపేట**



పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన పలువురు బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. మండలానికి చెందిన చెందిన 15 మంది లబ్ధిదారులకు రూ.5,00,000 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఏఎంసీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్, నాయకులు గౌరీ శంకర్, జంగం రాజు, అక్కపల్లి బాలయ్య, కొక్కు రాజం, యాదుల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మందిరాలను పరస్పరం గౌరవించుకోవాలి

**- అగ్రహారంలో ఘటన దురదృష్టకరం**

**- ముస్లిం పట్టణ కమిటీ అధ్యక్షులు అక్రమ్ పాషా**

**సూర్య వేములవాడ**

ప్రజాస్వామ్య దేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం విలువలను కాపాడుతూ పరస్పరంగా మనోభావాలను గౌరవించుకుంటూ సమాజాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ముస్లిం పట్టణ కమిటీ అధ్యక్షులు అక్రమ్ పాషా అన్నారు. వేములవాడ పట్టణంలోని మహమ్మదీ య మసీదులో శుక్రవారం పట్టణ కమిటీ ముఖ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అగ్రహారం ఆలయం వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమనీ, అట్టి ఘటనను పట్టణ ముస్లిం కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మందిరం, మసీదు, చర్చి లాంటి ప్రార్థన మందిరాలను గౌరవిస్తూ వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందన్నారు. కుల మతాలకతీతంగా సోదర భావంతో దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రధాన కార్య దర్శి షాహిద్ పాషా, కోశాధికారి ముషాహిద్ పాషా, మాజీ అధ్యక్షులు అంజద్ పాషా, మహమ్మద్ బషీర్, అబ్దుల్ రహ్మాన్, రషీర్ పాల్గొన్నారు.

### పాతగూడూర్ ఎంపీటీసీ

## స్థానాన్ని యధావిధిగా కొనసాగించాలి

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలో 8 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలతో మండల ప్రజా పరిషత్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ గెజిట్ లో పాత గూడూర్, రాజారాంపల్లి గ్రామాలను కలుపు కొని ఒక మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. కాగా ఉమ్మడి వెల్గటూర్ మండలంలో పాత గూడూర్ ఎంపీటీసీ నియోజక వర్గం ఎలా ఉందో, అలాగే కొనసాగించాలని,గతంలో ఎంపిటిసి నియోజ కవర్గ కేంద్రంగా ఉన్న రాజారాంపల్లితో తమ గ్రామాన్ని కలపడం సరికాదని గ్రామస్తులు ఆరోపిస్తూ,ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై శుక్రవారం పాత గూడూరు గ్రామస్తులంతా జిల్లా కలెక్టర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్, మండల పరిషత్ అధికారులు స్పం దించి మా పాత గూడూర్ ఎంపీటీసీ నియోజకవర్గాన్ని యధావిధిగా పాత పద్ధతి (పాత గూడూర్,సూరారం) గానే కొనసాగించాలని గ్రామస్తులంతా కోరుతున్నారు.అలాగే పాత గూడూరు, రాజారాంపల్లి కలిపి ఎంపిటిసి స్థానం కేటాయించడంపై రెండు గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### మాల మహానాడు

## ఆధ్వర్యంలో గద్దర్ జయంతి

**సూర్య బోయినపల్లి**

మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గద్దర్ జయంతి నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాని పూలమాలలు వేసి గద్దర్ చిత్రపటాము వద్దా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షుడు ర్యాకం రాజేష్,ఈడుగు స్వామి, ఈ డుగు అంజన్న, నీరటి ప్రదీప్, మండల నరేష్,దాసరి బాబు, మండల వంశీ, మహేందర్, అనిల్,రాజశేఖర్, ఈశ్వర్,రామస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.